ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ సంతోష్
- ఫిర్యాదులపై నిర్లక్ష్యం వద్దు
- వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ వెంక ట్వేర్లు

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న జోగుళాంబ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల, నవంబర్ 25 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 45 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదులను కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, భూ సేకరణ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజా ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై శాఖపరమైనా చర్యలు తీసుకుం టాన్నారు. ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను ఆయాశా ఖల అధికారులకు పంపుతామని వారు క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం జరగాలని సూచించారు. మీ పరి ధిలో పరిష్కారం అయ్యే వాటిని పరి ష్కారం చేసి మీ పరి ధిలో పరి ష్కారం కాని వాటిని కలెక్ట రేట్‌కు పంపాలని ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించొద్దు

వనపర్తి టౌన్, నవంబర్ 25 : ప్రజావా ణి వచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జీ.వెంక ట్వేర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్ట రేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జెడ్పీ సీఈవో యాదయ్యతో కలిసి ప్రజల నుంచి అదనపు కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణికి 42 ఫిర్యాదులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ చెప్పారు. కార్య క్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎంపై చర్యలు తీసుకోవాలి

అయిజ, నవంబర్ 25 : అయిజ తమున్సిపాలిటీ పరి ధిలోని తుపత్రాల ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం రవీంద్రపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంతోష్‌ను గ్రామ యువకులు కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్‌ను కలిసి విన తిపత్రం సమర్పించారు. గత నాలుగు రోజుల కిందట గ్రామ యువకుడు పాఠశాల సమయానికి ఉపా ధ్యాయులు చేరుకోని విషయం సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఎంఈవో మెమోలు జారీ చేశారు. సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన యువకుడి కుటుంబ సభ్యులను బెదిరిస్తూ భయభాంత్రులకు గురిచే స్తున్నాడని, హెచ్ఎంను పాఠశాల నుంచి బదిలీ చేయడంతోపాటు అతని కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

మౌలిక వసతులు కల్పించాలి

అయిజ, నవంబర్ 23 : పట్టణంలోని పీహెచ్‌సీ అదనపు భవనం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడంతో పాటు అయిజ పట్టణంలోని ఆర్టీసీ బస్టాం డ్‌లో మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ సంతోష్‌ను అయిజ అఖిలపక్ష కమిటీ నాయకులు కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్ట రేట్‌లో ప్రజావా ణిలో కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం డీఎంహెచ్‌వో సిద్దప్పను కలిసి వినతి పత్రం అంద జేశారు. కార్య క్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు పాల్గొన్నారు.

వసతి గృహాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

వనపర్తి టౌన్, నవంబర్ 25 : జిల్లా కేంద్రంలోని ఐజయ్య కాలనీలోని బాలుర వసతి గృహాన్ని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంక ట్వేర్లు సోమవారం తనిఖీ చేశారు. ముందుగా వంటగదిలోని శుభ్రత, ఆహార పదార్థాల నాణ్యతను పరి శీంచారు. పారిశుధ్యంతో ఎలాంటి లోపం లేకుండా చూసుకోవాలని అదికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థుల సమస్యలు అడిగి తెలు సుకున్నారు.

317జీవోపై అసెంబ్లీలో చర్చించాలి

ఎమ్మెల్యే విజయుడికి వినతిపత్రం అందిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

అలంపూర్ చౌరస్తా, నవంబర్ 25: అసెంబ్లీలో 317 జీవోపై చర్చించాలని పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యే విజయుడికి బాధితులు వినతిపత్రం అందించారు. సోమవారం అలం పూర్ చౌ రస్తాలో 317 జీవో బాధితులు ఎమ్మెల్యేను కలిసి మాట్లాడా రు. స్పందించిన ఎమ్మెల్యే ఈ అంశాన్ని అసెంబ్లీలో చర్చించి బాధితులకు న్యాయం జరి గేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మె ల్యేను కలిసిన వారిలో పంచాయతీ కార్యదర్శులు నరేశ్, రాఘవేం ద్ర గౌడ్, రవి ప్రకాశ్, వినోద్, మనో హర్ పాల్గొన్నారు.

అకాడమిక్ బిల్డిం గ్‌ను ప్రారం భించాలి

పీయూ వీసీకి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య
- పీజీ కళాశాల సమస్యలపై పీయూ వీసీకి వినతి

గద్వాల రూరల్, నవంబర్ 25 : గద్వాల పీజీ కళాశాలలో అకాడమిక్ బిల్డిం గ్‌ను త్వరలో పూర్తి చేసి తరగ తులు ప్రారంభించాలని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గద్వాల పీజీ కేంద్రానికి పీయూ వీసీ శ్రీనివాస్ విచ్చేసిన సందర్భంగా పలు సమస్యలపై వీసీకి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తక్షణమే పీజీ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని, సరైన తరగతి గదులు లేక పోవడం వలన విద్యార్థులు ఇబ్బందులు ఎదు ర్కొం టున్నారన్నారు. నిర్మాణంలో చివరి దశలో ఉన్న అకాడమిక్ బిల్డింగ్ త్వరగా పూర్తి చేసి తరగతులు నిర్వ హించాలన్నారు. తరగతి గదులు కొరత వలన హాస్ట ల్‌లో క్లాసులు చెప్పాల్సి వస్తుందని, కొత్త కోర్సులైన ఆర్గానిక్ కెమిస్ట్రీ, బయోకెమిస్ట్రీ, మైక్రో బయాలజి, ఎన్వీరాల్‌మెంట్, గణితం, ఫిజిక్స్ తదితర కోర్సులు మంజూరు చేయడానికి ఇబ్బంది అవుతుందన్నారు. అదేవిధంగా రెగ్యులర్ మెస్‌ను వెంటనే ఓపెన్ చేయాలని, విద్యార్థులకు వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. వినతిపత్రం అంద జేసిన వారిలో బీఆర్ఎస్వీ కళాశాల అధ్యక్షుడు ఓంకార్, మాధవ్, బాలు, దివ్య భారతి, మణిత, కోటేశ్, హరిత, జాన్, మౌనిక, శ్రావణి, అభిలాష్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి

- వనపర్తి ఎమ్మెల్యే మేఘా డ్డి

వనపర్తి టౌన్, నవంబర్ 25 : రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్, కల్యా ణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని, అందులో భాగంగానే పేద ప్రజల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేశ్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కల్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

స్పందించిన విద్యుత్ అధికారులు

ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ తొలగించిన కంప చెట్లు

రేవల్లి, నవంబర్ 25 : మండల కేంద్రం నుంచి నాగపూర్ వెళ్లే రోడ్డు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పిచ్చిమొక్కలు, తీగలు కమ్మేయడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుం దోనని చుట్టుపక్కల వారు ఆందో ళ వ్యక్తం చేశారు. దీనిపై 'నమేస్తే తెలంగాణ'లో ఈనెల 20 'ట్రాన్స్ పార్మర్‌ను కమ్మెసిన పిచ్చిమొక్కలు' అని వార్త ప్రచురితం అయ్యింది. దీంతో స్పందించిన విద్యుత్ ఏఈ శ్రీశైలం సిబ్బందితో పిచ్చిమొక్కలను తొల గించి వేయించారు. త్వరలో ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచెను కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు.

పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈవో

ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న ఎంఈవో

గట్టు, నవంబర్ 25 : మండలంలోని ఆలూరు పీఎస్, జెడ్పీహెచ్ ఎస్‌లను ఎంఈవో నల్లా డ్డి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు రిజిస్టర్లను తనిఖీ చేసి వారి ప్రగతిని పరి శీంచారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఆహార పదార్థాలను నాణ్యతగా వండాలని వంట ఏజెన్సీకి సూచించారు. అంతకు ముందు ఉపాధ్యా యులతో మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, SYED KHAJAMOINUDDIN, R/o: H.No: 7-2-17, NEW PREM NAGAR, MAHABUBNAGAR TOWN AND DIST-509001, TG. Changed my name As "KHAJA MOINUDDIN" S/o: RAJ MOHAMMED

NT-326869

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

చెరుకుకు గిట్టుబాటు ధర చెల్లించాలి

అమరచింత, నవంబర్ 25 : చెరుకుకు గిట్టు బాటు ధర రూ.4వేలు చెల్లించడంతోపాటు రూ.500 బోనస్ చెల్లించి రైతులను ఆదుకోవాలని చెరుకు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, అమరచింత మున్సిపల్ వైస్‌చైర్మన్ గోపి, రాష్ట్ర ఉపా ధ్యక్షుడు జబ్బార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ మురళి, ఏజీఎం పాండురంగరావును కలిసి విన తిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీయం నాయకులు, చెరుకు రైతులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

అయిజ, నవంబర్ 25 : వైద్య, ఆరోగ్యశా ఖలో కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వ హిస్తున్న ఏఎన్ఎం (ఎం హెచ్ఏ)లను రాత పరీక్ష లేకుండా రెగ్యులరైజ్ చేయాలని వైద్య, ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ సభ్యులు డీఎంహెచ్‌వో సిద్దప్పను కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డీఎం హెచ్‌వో కార్యాలయంలో ఆయనను కలిసి విన తిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో పుష్పావతి, కవిత, కృష్ణవేణి, స్వాతి, శ్యామల, ఎస్తేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

పాన్‌గల్, నవంబర్ 25 : కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని, అందులో భాగంగా మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాకు కార్మికులు పెద్దసం ఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాము కోరారు. సోమవారం మండలంలోని బుసిరెడ్డిపల్లిలో పారిశుధ్య కార్మికులతో కలిసి కార్యక్రమానికి సంబం ధించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

బీచుపల్లిలో టెంకాయల వేలం

ఇటిక్యాల, నవంబర్ 25 : బీచుపల్లి క్షేత్రంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో 2025 జనవరి నుంచి డిసెంబర్ 31 వరకు టెంకాయలు, కంకణాలు విక్ర యిం చుటకు గానూ సోమవారం ఆలయ ప్రాంగ ణంలో బహిరంగ వేలం నిర్వ హించారు. కంక ణాలు విక్ర యిం చుటకు గానూ గత సంవత్సరము 10లక్షల 85వేలు దక్కిం చుకొన్ని భాస్కర్ ఈసారి రూ.12లక్షల4వేలకు దక్కించుకొన్నాడు. తలనీలాల వేలం రూ.6ల క్షకంటే తక్కువగా పాడడంతో వేలాన్ని నిలిపివేశారు. టెంకాయల వేలం గత ఏడాది రూ.61ల క్ష 5వేలు ఉండగాగా ఈ సారి రూ.74ల క్ష 68 వేలకు అలంపూర్‌కు చెందిన నాగేందర్ దక్కించుకున్నారు. కార్య క్రమంలో ఈవో రామన్ గౌడ్ దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరి పాల్గొన్నారు.

ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

అలం పుల్ చౌరస్తా, నవంబర్ 25: పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసిన ఘటన సోమవారం చోటుచే సుకున్నది. ఎస్సై వెంకట స్వామి కథనం ప్రకారం అలంపూర్ మండల కేంద్రం నుంచి కాషా పురం గ్రామానికి వేళ్లే దారిలోని ఓ చెట్టు కింద కొందరు పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరు కొని పేకాట ఆడుతున్న ఆరుగురిని పట్టుకున్నామని తెలిపారు. ఈ దాడిలో అలంపూర్‌కు చెందిన నలు గురు, బైరంపల్లికి చెందిన ఇద్దరిపై కెసు నమోదు చేశామని ఎస్సై పేర్కొన్నారు.

పోలీస్ ప్రజావాణికి 14 ఫిర్యాదులు

వనపర్తి టౌన్, నవంబర్ 25 : జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 14 ఫిర్యాదులు అందాయని అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్ చెప్పారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలతో అర్జీలను స్వీకరించి తక్షణ పరి ష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్‌ల సీఐలు, ఎస్సైలతో మాట్లాడి సమస్య స్థితిని అడిగి తెలు సుకున్నారు. మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవలు వినియోగిం చుకోవాలంటూ ఆయన సూచించారు. 14 ఫిర్యాదుల్లో భూతగాదాల ఫిర్యాదులు 9, పరస్పర గొడవల ఫిర్యాదులు 3, బార్యాభర్తల ఫిర్యాదులు 2 అందాయని ఆయన తెలిపారు.

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ

ఆలయాల్లో కార్తీక శోభ

- అలం పుల్‌కు వేలాదిగా తరలివచ్చిన భక్తులు

తుంగభద్ర నదిలో పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు

అలం పుల్ చౌరస్తా, నవంబర్ 25 : ఐదో శక్తిపీఠమైన అలంపూర్ జోగుళాంబ ఆలయాల్లో సోమవారం కార్తీక సందడి నెల కొంది. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అదేవి ధంగా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి దీపాలు వదిలారు. తెలంగాణతోపాటు ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలిరావడంతో నదీతీరం, ఆలయ పరిసర ప్రాంతాలు జనసంద్రంగా మారాయి. రాత్రి అర్చకులు నదికి హారతి ఇచ్చారు. ఆలయ ప్రాంగణం మొత్తం శివనామ స్మర ణలతో మార్మొగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు చర్యలు తీసుకోగా కార్యక్రమాల్లో ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

బీచుపల్లిలో కార్తీక పూజలు

ఇటిక్యాల, నవంబర్ 25 : కార్తీక మాసం చివరి సోమవారం బీచుపల్లి క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారు జా ముఝుంచే క్షేత్రానికి చేరుకున్న భక్తులు కృష్ణానదిలోస్నానమా చరించి నదిలో జ్యోతులను విడిచారు. అనంతరం శివాలయం ప్రాంగణంలో కార్తీక జ్యోతులను వెలిగించి మొక్కులను చెల్లిం చుకున్నారు.

వైభవంగా కార్తీక దీపోత్సవం

మల్దకల్, నవంబర్ 25 : ఆదిశిలా క్షేత్రంలోని లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం కార్తీక దీపోత్సవం కార్య క్రమం కనుల పండువగా నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహి ళలు, చిన్నారులు తెల్లవారు జామునుంచే ఆలయానికి చేరు కొని దీపాలు వెలిగించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో లక్ష దీపార్చన కార్య క్రమం చేపట్టారు.

నాణ్యమైన భోజనం అందించాలి

వనపర్తి టౌన్, నవంబర్ 25 : సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు నాణ్య మైన భోజనం అందించేందుకు ప్రభుత్వం మెస్ చార్జీలు 40 శాతం పెంచిందని, విద్యార్థులకు నాణ్య మైన భోజనం అందించే దిశగా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సాంఘిక సంక్షేమ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్ట రేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు పుడ్ పాయిజన్ వంటి సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులు, వార్డెన్‌లపై ఉందన్నారు. స్టోరూంలు, వంట పాత్రలు శుభ్రంగా ఉంచుకోవాలని , నాణ్యమైన సన్నబియ్యం, తాజా కూరగా యలతో మెనూ సిద్ధం చేయాలన్నారు. జిల్లా అధికారులు కనీసం మూడు సార్లైనా వసతి గృహాలను పరి శీంచాలని ఆదేశించారు.

స్వచ్ఛంద సంస్థల సహకారం అభినందనీయం

వనపర్తి జిల్లాలో స్వచ్ఛంద సంస్థల సహకారం అందించడం అభినంద నీయమని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని కేజీబీవీ విద్యాలయంలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా స్వచ్ఛంద సంస్థలు నిర్మాణ్ పాట్నర్‌షిప్ మేనేజింగ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన అదనపు మరు గుదొడ్లు, డైనింగ్ హాల్‌ను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నిధులతో డైనింగ్ షెడ్ నిర్మాణం పూర్తిచే సినట్లు చెప్పారు. వీపనగండ్ల కేజీబీవీలో సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం, పెద్దమందడి కేజీబీవీలో మురుగుకాల్వ నిర్మాణం వీవీ ఫైనాన్స్ ఇండియా ప్రైయివేట్ లిమిటెడ్ సహకారంతో పూర్తి చేసినట్లు ఆయన చెప్పారు.

ఉపాధి పనులకు శ్రీకారం చుట్టాలి

జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయ తీలో ఉపాధి హామీ ద్వారా నిర్వ హించే పనుల్లో ఏదో ఒక కొత్త పనికి శంకు స్థాపన చేయాలని అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మండల ప్రత్యేక అధికారులు, తాసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలతో వెబ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. 2024 మార్చి నుంచి ఇప్పటి వరకు ఉపా ధిహామీ పనుల్లో అత్యధిక రోజులు పనిచేసిన వారికి, గ్రామ పంచాయతీ వర్కర్స్‌ను, హరిత వన మహోత్సవంలో అత్య ధిక మొక్కలు నాటిన వారిని గుర్తించి సన్మానం చేయాలని సూచించారు. 26న సంవిధాన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ పంచాయ తీల్లో రాజ్యాంగ పీఠిక ప్రమాణం చేయాలని చెప్పారు. అదేవిదంగా అన్ని మండలాల్లో సప్లిమెంటరీ ఓటరు జాబితాపై పొలిటికల్ పార్టీల ప్రతినిధులను సమా వేశాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో జీసీడీవో సుబ్బలక్ష్మి, స్వచ్ఛంద సంస్థ నిర్వా హకులు అర్చన, సురేశ్, మెర్సి, నిఖిల్, గ్రామీణాభివృద్ధి శాఖ పీడీ యాదయ్య, తాసీల్దార్లు ,ఎంపీడీవోలు ఉన్నారు.

అగ్ని ప్రమాదంలో లేడిస్ కార్నర్ దగ్ధం

గద్వాల అర్బన్, నవంబర్ 25 : అగ్ని ప్రమాదంలో హోల్‌సెల్ లేడిస్ కార్నర్ షాపు దగ్ధం అయిన ఘటన జిల్లా కేంద్రంలో సోమవారం సాయంత్రం చోటు చేసుకున్నది. స్థానికుల వివరాల మేరకు.. జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో మణపురం గోల్డ్ లోన్ బ్యాంకు పైన ఉన్న ఓ హోల్‌సెల్ లేడీస్ కార్నర్ షాపులో సాయంత్రం ఆకస్మికంగా అగ్ని ప్రమాదం సంభంవించింది. పెద్దమొత్తంలో మంటలు చెలరేగడంతో స్థానికులు తక్షణమే ఫైర్ ఇంజన్‌కు, గద్వాల టౌన్ పోలీస్‌లకు సమాచారం అందించడంతో వారు తక్షణమే రక్షణ చర్యలు చేపట్టారు. ఫైర్ ఇంజన్‌తో ఎగిసి పడుతున్న మంటలను అదుపు చేసేందుకు ప్రయ త్నాలు చేశారు. ఈ క్రమంలో షాపులో నుంచి పెద్దమొత్తంలో మంటలు రావడంతో ఫైర్ ఇంజన్‌లో నీళ్లు తక్కువ పడ్డాయి. పోలీసులు మున్సిపల్ ట్యాంకర్ల సాయంతో ఫైర్ ఇంజన్‌లోకి నీరు నింపి మంటలను అదుపు చేశారు. గద్వాల టౌన్ ఎస్సై కల్యాణ్‌కుమార్ మాట్లాడుతూ బాధితుడు హరీశ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. అగ్నిప్రమాదం ఎలా జరిగిందో.. షాట్ సర్క్యూటా.. లేదా.. మరే ఇతర కార ణాలతో సర్క్యూట్‌తో ప్రమాదం సంభంవించిందా.. అనే విషయాలపై విచారణ జరు పుతామని తెలిపారు. అలాగే ఫైర్ ఇంజన్‌లో నీళ్లు లేవని సామజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేస్తున్నారు.. ఫైర్ ఇంజన్‌లో నీరు నిత్యం ఉంటాయి.. అగ్ని ప్రమాదం సంభవించి అక్కడ రక్షణ చర్యలు చేపట్టిన్నప్పుడు 30నుంచి 40ని షాల లోపలనే నీళ్లు అయిపోతాయి. మళ్లీ తక్షణమే నీళ్లు నింపుకొవాల్సిం దేని ఆయన వివరించారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష

అమరచింత, నవంబర్ 25 : డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులో ఆరు గురికి జరిమానా విధించడంతోపాటు ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష పడినట్లు అమరచింత ఎస్సై సురేశ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం రాత్రి మండలంలోని వివిధ చోట్ల వాహనాలను తనఖీ చేయగా ఎనిమిది మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశామన్నారు. సోమవారం ఆత్మకూర్ మున్సిఫ్ కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి జానకి ఆరుగురికి రూవెయ్యి చొప్పున జారీనామా విధిం చడంతోపాటు మరో ఇద్దరికి జరిమానాతోపాటు రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై వెల్లడించారు. ముఖ్యంగా మద్యం తాగి వాహనలను నడపడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలతో ఎన్నో కుటుంబాలు వీధినపడే అవకాశం ఉందని, ఈ ప్రమాదాల నివారణకు యువకులు, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని ఎస్సై కోరారు.

సమస్యలు పరిష్కరించాలి

వనపర్తిలో నిరసన చేపట్టిన డీఎస్పీ నేతలు

వనపర్తి టౌన్, నవంబర్ 25 : రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి వర్గాలైన ఎస్సీ,ఎస్టీ, బీసీ, ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సోమవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్‌లో డీఎస్పీ (ధర్మ సమాజ్ పార్టీ) నేతలు నిరసన కార్య క్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో 90 శాతం పైన పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు ఉన్నారని వారికి విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు వంటి సమస్యలు పరిష్కరిస్తే తెలంగాణ ప్రజలంతా సుఖ సంతో షాలతో ఉంటారన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ అధికారులకు అంద జేశారు.

సన్న రకాలకు రూ.500 బోనస్

అయిజ, నవంబర్ 25 : ప్రభుత్వం సన్న రకం వడ్లకు రూ. 500 బోనస్ చెల్లి స్తుందని అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప అన్నారు. సోమవారం మండలంలోని ఉప్పలలోని రైతు వేదిక వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ ప్రారం భించారు. రైతులు నాణ్య మైన వడ్లను కేంద్రాలకు తరలివంచి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో ఏవో జనార్దన్, ఏఈవో స్వాతి, ఏపీఎం అన్నపూర్ణ, నాయకులు జయన్న, భాస్కర్ గౌడ్, లక్ష్మన్న, కృపానందం, తి మ్మా రెడ్డి కర్రెన్న, మహేశ్, కిరణ్, మైనర్ బాబు, లాల్ గౌడ్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

వడ్డేపల్లి, నవంబర్ 25 : మండలంలోని కొంకలలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడ